## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 333 | గురువారం 10-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## తెలంగాణకు తగినంత యూరియా అందిస్తాం

### సీఎం రేవంత్ విజ్ఞప్తికి కేంద్రమంత్రి నడ్డా స్పందన

**న్యూఢిల్లీ, జూలై 9:** తెలంగాణకు ఎరువుల కొరత లేకుండా సహకరిస్తామని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో నడ్డాను కలిసి తెలంగాణకు కేటాయించిన ఎరువులను సకాలంలో సరఫరా చేయాలని కోరిన సంగతి తెలిసిందే. ఏప్రిల్-జూన్ మధ్య 5 లక్షల టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా 3.07 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారని సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం నడ్డా స్పందిస్తూ రాష్ట్ర రైతుల నిజమైన డిమాండ్‌ను తీర్చడానికి తెలంగాణకు మద్దతుగా నిలుస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో మోతాదుకు మించి యూరియాను వినియోగిస్తున్నారని, తగ్గించుకోవాలని సూచించారు. అధిక యూరియా వినియోగంతో భూముల సారం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2023-24 రబీతో పోలిస్తే 2024-25లో రబీకి దాదాపు 21 శాతం అదనంగా యూరియా అమ్మకాలు జరిగాయని తెలిపారు. 2024-25 ఖరీఫతో పోలిస్తే 2025-26 ఖరీఫలో ఇప్పటి వరకు 12.4 శాతం అదనపు వినియోగం జరిగిందని పేర్కొన్నారు.

## హ్యామ్ రోడ్లతో 50% రోడ్లకు మోక్షం!

**సీఎం ఆమోదంతో టెండర్ల ప్రక్రియ: మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్, జూలై 9 :** మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు అనుసంధానం పెరగడంలో హ్యామ్ రోడ్లు కీలక పాత్రను పోషిస్తాయని, వాటితో రాష్ట్రంలో 50 శాతం రహదారులకు మోక్షం కలుగుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. అర్బన్, సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా రాష్ట్రాన్ని విభజించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదంతో టెండర్ల ప్రక్రియ వెంటనే ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో బుధవారం సెక్రటేరియట్‌లో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... జాతీయ రహదారుల నిర్మాణంలో పాటిస్తున్న నాణ్యత ప్రమాణాల ప్రకారమే రాష్ట్రంలో హ్యామ్ రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. పదేళ్లపాటు చెక్కు చెదరకుండా ఉండేలా వీటి నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. జాతీయ రహదారి-65 పనుల పురోగతిని కోమటిరెడ్డి సమీక్షించారు. పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. రీజినల్ రింగురోడ్డు(ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం ఆమోదం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోదీని, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి విజ్ఞప్తి చేస్తామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.



# ఫాంహౌస్‌కైనా వస్తా

### అసెంబ్లీకి రాలేకపోతే అక్కడే చర్చిద్దాం.. తేదీ చెబితే వస్తాం.. మాక్ అసెంబ్లీ నిర్వహిస్తాం

- క్లబ్బుల్లో పబ్బుల్లో చర్చలంటే మాకు ఇబ్బంది
- తెలంగాణ హక్కుల కోసం దేవుడి నైనా ఎదిరిస్తాం
- తలా తోక లేకుండా మాట్లాడితే.. తోక కత్తిరిస్తాం
- సీమాంధ్ర పాలకుల కంటే ఎక్కువగా.. తెలంగాణకు ద్రోహం చేసింది కేసీఆరే
- రైతుల ప్రయోజనాలకు మరణశాసనం రాశారు
- సరిదిద్దేందుకు ప్రయత్నిస్తుంటే ఎదురుదాడి
- కేసీఆర్, కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం

**హైదరాబాద్, జూలై 9:** కృష్ణా,గోదావరి జలాల విషయంలో చర్చించేందుకు ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మంటే రావడంలేదని, ఆయన ఆరోగ్యం బాగా లేనందున తమనే ఎర్రవల్లి ఫాంహౌసకు రమ్మంటే వస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తేదీ చెబితే అక్కడికే వచ్చి మాక్ అసెంబ్లీ నిర్వహిస్తామని చెప్పారు. అంతే తప్ప.. క్లబ్బులు, పబ్బులు అంటే తమకు ఇబ్బంది అని, వాటికి తాము దూరంగా ఉంటామన్నారు. తెలంగాణ హక్కులను ఎవరికీ తాకట్టు పెట్టబోమని, ఎంతటి వారు వచ్చినా నిటారుగా నిలబడి కొట్లాడుతామని పేర్కొన్నారు. దేవుడే ఎదురుగా వ చ్చినా ఎదిరిస్తామని చెప్పారు. అసూయ, అక్కసు, అహంకారంతో మాట్లాడే మాటలకు సమాధానం చెప్పడానికి తమ వద్ద కూడా మనుషులున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తలా తోక లేకుండా మాట్లాడితే తోక కత్తిరించుడం కూడా తమకు తెలుసునని హెచ్చరించారు. 'కృష్ణా జలాల్లో గత పదేళ్లలో జరిగిన అన్యాయం, తుమ్మిడిహెట్టి బ్యారేజీ మార్పు, కాళేశ్వరం బ్యారేజీల వైఫల్యం'పై మంగళవారం ప్రజాభవన్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. 'తెలంగాణ ప్రజల హక్కులను కాపాడటానికే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఇచ్చింది. మీరేంది మాకు చెప్పేది? సహేతుకమైన విధానంతో ముందుకు రండి. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు. అసూయతో ఎవరైనా చిల్లర మాటలు మాట్లాడితే వాళ్ల నీతి ఏంటో ప్రజలు గుర్తిస్తారు" అని రేవంత్ అన్నారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహం.. సీమాంధ్ర పాలకుల అన్యాయం కంటే వెయ్యి రెట్లు ఎక్కువ అని ముఖ్యమంత్రి ఆరోపించారు. చేసిన తప్పులకు ఒకవేళ కొరడా దెబ్బలు కొట్టాల్సి వస్తే... కేసీఆర్‌ను వంద కొరడా దెబ్బలు కొట్టాల్సి ఉంటుందన్నారు. అలాంటిది వారే ఎదురుదాడి చేస్తున్నారని, అడ్డూ అదుపు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "కృష్ణా నదిలో హక్కుల కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తుంటే బురద జల్లుతున్నారు. అంతర్జాతీయ జలవిధానం ప్రకారం బేసిన్ అవసరాలు తీరాకే ఇంకో బేసిన్‌కు నీటిని తరలించాల్సి ఉంటుంది. కానీ, కేసీఆర్ మాత్రం బేసిన్లు లేవు... బేషజాలు లేవు అన్నారు.

## కూలిన జాగ్వార్ ఫైటర్ జెట్

- ఇద్దరు వాయుసేన పైలట్ల మృతి
- రాజస్థాన్‌లోని చురు జిల్లాలో దుర్ఘటన
- గత 5 నెలల్లో కూలిన మూడో జాగ్వార్

**జైపూర్/న్యూఢిల్లీ, జూలై 9:** భారత వైమానిక దళాని(ఐఏఎఫ్) కి చెందిన జాగ్వార్ ఫైటర్ జెట్ విమానం కుప్పకూ లింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు దుర్మరణం పాలయ్యారు. బుధ వారం రాజస్థాన్‌లోని చురు జిల్లా భానుడా గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మధ్యాహ్నం 1.25 గంటల సమయంలో భారీ శబ్దంతో వ్యవసాయ క్షేత్రంలో విమానం కుప్పకూలిందని రాజల్‌దేసర్ పోలీసు అధికారి కమలేశ్ తెలిపారు. 'సాధా రణ శిక్షణా కార్యక్రమంలో భాగంగా సూరత్‌గఢ్ నుంచి బయలుదేరిన ఫైటర్ జెట్ విమానం ప్రమాదవశాత్తు కుప్పకూ లింది. ఘటనపై విచారణకు ఆదేశించాం. ఇద్దరు పైలట్ల దుర్మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం' అని ఐఏఎఫ్ ప్రకటించింది. ఈ ఘటనపై రాజస్థాన్ గవర్నర్ హరిబావు బగాడే, సీఎం భజన్ లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. మార్చి 7న హరియాణాలోని అంబాలాలో ఓ జాగ్వార్ జెట్ కూలిన ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు. ఏప్రిల్ 3న గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో మరో జెట్ కూలింది. సాంకేతిక లోపం కారణంగా చోటుచేసుకున్న ఈ ఘటనలో ఓ పైలట్ మరణించగా.. మరో పైలట్ ప్రాణాలు కోల్పోయాడు.

# డీఎంఎఫ్‌ను మిషన్ మోడ్‌లో ముందుకు తీసుకెళ్లండి

- మైనింగ్ ప్రాంతాల్లోని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపండి
- యాస్పిరేషనల్ జిల్లాల కలెక్టర్ల వద్ద రూ.32 వేల కోట్ల నిధులు
- డీఎంఎఫ్ వర్క్‌షాపలో కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ, జూలై 9 :** డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్(డీఎంఎఫ)ను ఆయా జిల్లాల కలెక్టర్లు మిషన్ మోడ్‌లో ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. యాస్పిరేషనల్ జిల్లాల అభివృద్ధి కోసం కలెక్టర్ల వద్ద రూ.32 వేల కోట్లున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని మైనింగ్ ప్రాంతాల్లోని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. బుధవారం ఢిల్లీలో జరిగిన డీఎంఎఫ్ వర్క్‌షాపలో కిషన్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా 646 డీఎంఎఫలుండగా.. వాటిలో సుమారు రూ.లక్ష కోట్లు జమ చేశామని, దాదాపు రూ.90 వేల కోట్లు అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశామని తెలిపారు. యాస్పిరేషనల్ జిల్లాల కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన 'యాస్పిరేషనల్ డీఎంఎఫ్ ప్రోగ్రాం'లో భాగంగా ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యమిచ్చామన్నారు. ప్రస్తుతం దేశంలోని 112 యాస్పిరేషనల్ జిల్లాల్లో 106 డీఎంఎఫ్ యాస్పిరేషనల్ జిల్లాలున్నాయని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్ల వద్ద ఉన్న రూ.32 వేల కోట్ల నిధుల సద్వినియోగానికి ప్రణాళికలు రూపొందించాలని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. డీఎంఎఫ్‌తోపాటు సీఎసఆర్, ప్రభుత్వ పథకాలు, మైన్ మూసివేతకు సంబంధించిన కార్యక్రమాలను ఒకే వేదికపైకి తీసుకురావాలని చెప్పారు. డీఎంఎఫ్ ఎగ్జిబిషన్లలో స్వయం సహాయక సంఘాలు, మహిళలు, యువతను భాగస్వామ్యం చేయాలన్నారు. దేశంలో 70శాతం విద్యుత్ బొగ్గు ద్వారానే ఉత్పత్తి అవుతోందని, తద్వారా రాయల్టీగా వచ్చే నిధులను డీఎంఎఫ్ ద్వారా స్థానిక ప్రజల సంక్షేమానికి వినియోగించాలని సూచించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా అన్ని రాష్ట్రాల్లో డీఎంఎఫ్ ద్వారా విస్తృతంగా కార్యక్రమాలు జరుగుతు న్నాయని, ఇటీవలే తెలంగాణ సవరించిన డీఎంఎఫ్ సూచనలు అమలు చేస్తోంద న్నారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా మైనింగ్ ప్రభావిత ప్రాంతాలకు న్యాయం చేసేందుకు ప్రజాప్రతినిధులతో కలెక్టర్లు సమన్వయం చేసుకుని కార్యక్రమాలు చేపట్టాలని, అక్రమ మైనింగ్‌ను అరికట్టడంలో ఇదెంతో ఉపయోగకరమన్న అభిప్రాయం వ్యక్తంచేశారు. తర్వాత రాష్ట్రాల పనితీరును అభినందిస్తూ ప్రశంసపత్రాలు అందజేశారు. అంతకు ముందు జన్‌పథ్‌లో ఏర్పాటు చేసిన డీఎంఎఫ్ ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి ప్రారంభించారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం

- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే యోచనలో కేంద్రం
- ప్రధాన పార్టీలతో సంప్రదింపులు



**న్యూఢిల్లీ, జూలై 9:** ఇంట్లో పెద్ద మొత్తంలో కరెన్సీ నోట్ల కట్టలు బయటపడడంతో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ న్యాయమూర్తి, జస్టిస్ యశ్వంత్ వర్మపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. ఈ తీర్మానానికి ప్రతిపక్షాల మద్దతు లభిస్తుందని ఆశిస్తోంది. లోక్‌సభలో ఓ తీర్మానం ప్రవేశపెట్టాలంటే దానికి మద్దతుగా కనీసం 100 మంది ఎంపీలు సంతకాలు చేయాలి. ఈ సంతకాల సేకరణ ప్రక్రియ ఇప్పటికే మొదలైనట్టు సమాచారం.

## ప్రియాంకను కలిసిన డీకే

**న్యూఢిల్లీ:** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీ ని కలుసుకున్నారు. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రియాంకతో సమావేశంపై డీకేను అడిగినప్పుడు 'ఇక్కడకు వచ్చాను' అంటూ క్లుప్తంగా సమాధానం ఇచ్చారు. ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తేల్చిచెప్పారు. డీకే, తానూ కలిసి పనిచేస్తున్నామని, పార్టీ ఐక్యంగా ఉందని చెప్పారు. డీకే శివకుమార్ సైతం తనకు మరో దారి లేదని, అధిష్ఠానం నిర్ణయానికే తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. కాగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయానంతరం చెరో రెండున్నరేళ్ల సీఎంగా ఉండేందుకు ఈ ఇద్దరు నేతల మధ్య అవగాహన కుదిరిందనే ప్రచారం మొదట్నించీ జరుగుతోంది.

# కాలపరీక్షను తట్టుకుని నిలిచిన స్నేహబంధం

- నమీబియా పార్లమెంటులో ప్రధాని ప్రసంగం
- మోదీకి ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం
- ఇంధనం, ఆరోగ్యం తదితర రంగాల్లో ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు



**విండ్‌హూక్, జూలై 9:** ప్రధాని మోదీకి నమీబియా అత్యున్నత పౌర పురస్కారం అందజేసింది. విండ్‌హూక్‌లో జరిగిన కార్యక్రమంలో ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్ అవార్డును నమీబియా అధ్యక్షురాలు నెటుంబో ప్రధాని మోదీకి బహూకరించారు. అనంతరం నెటుంబోతో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఇంధనం, ఆరోగ్య రంగాలతో సహా నాలుగు కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భంగా ప్రధాని నమీబియా పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. రెండు దేశాల మధ్య స్నేహబంధం కాలపరీక్షను తట్టుకొని నిలబడిందన్నారు. భారత్‌కు చీతాలు ఇచ్చినందుకు నమీబియాకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మోదీ ప్రసంగిస్తున్నంత సేపు నమీబియా పార్లమెంట్ సభ్యులు బల్లలు చరుస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి నమీబియా పార్లమెంట్ సభ్యులంతా లేచి నిల్చుని అభివాదం(స్టాండింగ్ ఒవేషన్) చేశారు. అంతకుముందు నమీబియా చేరుకున్న ప్రధాని మోదీకి ఆ దేశ అధ్యక్షురాలు నెటుంబో.. విండ్‌హూక్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. కళాకారులు డప్పులు కొడుతూ, నృత్యం చేశారు. ఈ సందర్భంగా మోదీ కళాకారుల దగ్గరకు వెళ్లి వారి డప్పును కొడుతూ అక్కడి వారందరినీ ఉత్సాహపరిచారు. కాగా ఐదు దేశాల పర్యటనలో భాగంగా మోదీకి అర్జెంటైనా తప్ప బ్రెజిల్, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, నమీబియా తమ దేశ అత్యున్నత పౌరపురస్కారాలను అందజేశాయి. మోదీ ఇప్పటివరకు 17 దేశాల పార్లమెంట్‌లను ఉద్దేశించి ప్రసంగించి రికార్డు సృష్టించారు. కాంగ్రెస్ ప్రధానులంతా కలిపి 17 దేశాల పార్లమెంట్‌లను ఉద్దేశించి ప్రసంగించారు.

## నేడు మళ్లీ సిట్ ముందుకు ప్రభాకర్‌రావు?

- ఫోరెన్సిక్ ల్యాబ్‌కు ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్
- ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి పిలుపు

**హైదరాబాద్, జూలై 9:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితుల నుంచి వాంగ్మూలాల సేకరణ చాలా వరకు పూర్తి కావడంతో ట్యాపింగ్ సూత్రధారి ప్రభాకర్‌రావును గురువారం మరోసారి విచారణ చేయడానికి సిట్ అధికారులు సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. గత విచారణలో ప్రభాకర్‌రావు నుంచి స్వాధీనం చేసుకున్న ఒక లాప్‌ట్యాప్, ఒక ఫోన్‌ను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి సిట్ అధికారులు పంపారు. ప్రభాకర్‌రావు రెండు ఫోన్లను ఉపయోగిస్తుండగా ఒక ఫోన్‌ను మాత్రమే అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మరో ఫోన్ ప్రస్తుతం తన వద్ద లేదని, దానిని అమెరికాలో మర్చిపోయానని ప్రభాకర్‌రావు చెబుతున్నట్లు సమాచారం. ఆఫీసుకు సంబంధించిన ఫోన్ అధికారులకు అందగా.. వ్యక్తిగత ఫోన్ ఇంకా అందలేదని తెలుస్తోంది. స్వాధీనం చేసుకున్న ఫోన్లో డేటా డిలీట్ అయి ఉండటంతో ల్యాబ్‌లో నిపుణుల ద్వారా డేటా రిట్రీవ్ చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు సిట్ అధికారులు ఫోన్ చేసి మరోసారి విచారణకు రావాలని కోరారు. అయితే, తన కాలికి శస్త్ర చికిత్స జరిగినందున ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నట్లు సిట్ అధికారులకు ఆయన తెలిపారు.

## ప్రజాభవన్ సాక్షిగా రేవంత్ తప్పుడు ప్రచారం

- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలున్నది వాస్తవం కాదా?
- అసెంబ్లీలో ప్రివిలేజ్ మోషన్ ఇస్తాం:హరీశ్

**హైదరాబాద్, జూలై 9:** ప్రజాభవన్ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీపై నిందారోపణలు చేసేందుకు నీచమైన స్థాయికి దిగజారడాన్ని చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకొంటోందని పేర్కొన్నారు. తెలంగాణవాదులు బయట ఉంటే, తెలంగాణ ద్రోహులంతా ప్రజా భవన్‌లో చేరి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఓ ప్రకటనలో ఆరోపించారు. పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీళ్ల సరఫరా చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తే.. అది పక్కనబెట్టి సీఎం రేవంత్, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పనికిరాని పీపీటీలతో అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి రంగారెడ్డి, నల్గొండ ప్రాంతాలను విస్మరించామని ప్రజలను సీఎం తప్పుదోవ పట్టించకుండా వాస్తమేంటో తెలుసుకోవాలన్నారు. ఏ సమస్య లేకున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టిందనడం పచ్చి అబద్ధమని పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర 152 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు చేపట్టేందుకు మహారాష్ట్ర ఒప్పుకోకున్నా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాలువలు తవ్వి, మొబిలైజేషన్ అడ్వాన్సులను కాంట్రాక్టర్లకు కట్టబెట్టిందని, ప్రాణహిత డిజైన్‌తో 3 వేల ఎకరాలకు పైగా ముంపు ఉంటుందని మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కేంద్ర జలసంఘం నీటి లభ్యత లేదని చెప్పిందని, చాప్రాల్ వన్యప్రాణి అభయారణ్యంతో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సమస్య ఉండటం వాస్తవం కాదా? అని నిలదీశారు. '2007లో మొదలుపెట్టిన ప్రాజెక్టును 2014 వరకు ఎందుకు పూర్తిచేయలేదు.

# రైతులు మెట్ట పైర్లు సాగు చేయాలి

**రైతులకు ఎల్ ఆర్ జి 52 కంది విత్తనాలు పంపిణీ - బిఅంతర్ పంటల వల్ల రైతులకు లాభాలు**

**మార్కెట్లో పప్పు ధాన్యాలకు డిమాండ్ - మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జులై 9,**
రైతులు పప్పు ధాన్యాలు పండిస్తే అధిక లాభాలు పండవచ్చని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎల్ ఆర్ జి 52 కంది విత్తనాలు నాలుగు కేజీల సంచులు ఉచితంగా మండల వ్యవసాయ అధికారి నరసింహారావు తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి సాగు వల్ల లాభాలు లేక రైతులు అప్పులు పాలవుతున్నారని అన్నారు. పప్పు ధాన్యాలు పంటల వల్ల కంది, పెసర, బొబ్బర్లు, పల్లీలు, మంచి శనగలు, అంతర పంటల వల్ల అధిక లాభాలు వస్తున్నాయని తద్వారా రైతులు అప్పులు చేయకుండా లాభ పడవచ్చని ఆయన అన్నారు. పప్పు ధాన్యాలు మార్కెట్లో మంచి గిరాకీ ఉందన్నారు. కేజీ కందిపప్పు 160 170 రూపాయలు ఉందని, పెసరపప్పు పచ్చిశనగపప్పు కూడా అదే రేటు ఉంది అని అన్నారు, పప్పుధాన్యాల సాగు రోజురోజుకు తగ్గిపోవడంతో రైతులు వరి పంట వైపే చూడటంతో పప్పుధాన్యాలకు డిమాండ్ పెరిగిందని అన్నారు. ఇతర రాష్ట్రాలు దేశాల నుంచి పప్పులు దిగుమతి చేసుకోవడంతో రేట్లు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి పప్పు ధాన్యా విత్తనాలు ఉచితంగా లభిస్తుండటంతో రైతులు పప్పు ధాన్యాల పంట సాగు చేయాలని అన్నారు. పప్పు ధాన్యం పంటలకు మీరు కూడా తక్కువ అవసరం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు. రైతులు బుడమ వెంకన్న. బుడిగే యాదగిరి. మద్దినాల నగేష్. తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆడుకోవద్దు

**నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి - ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రం**

**సిపిఎం జిల్లా నాయకులు నల్లపు సుధాకర్, సిపిఐ ఎంఎల్ నాయకులు సామ పాపయ్య,**

**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 9,**
కార్మికుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని అందుకు మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఎం జిల్లా నాయకులు నల్లపు సుధాకర్, సిపిఐ ఎంఎల్ నాయకులు సామ పాపయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం సిపిఐ ఎంఎల్ సిఐటియు అనుబంధ సంఘాలు జాతీయ రహదారి 365 పై మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాదిమంది కార్మికులు ప్రాణ త్యాగాలతో పోరాటాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని లేకపోతే అంచలంచలుగా ఉద్యమాలు చేసి సాధించుకుంటామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, లు వాపును చూసి బలుపు అనుకుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కార్మికులు పట్టుబడుతుంటే 12 గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి జీవో జారీ చేసిందని వెంటనే జీవోను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని, ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులైన గిరిజనులను కోయ ఆదివాసీల ప్రజలను కేంద్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకుంటుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకంతకు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని పేర్కొన్నారు. భారతదేశంలో పరిపాలిస్తున్నది మోడీ ప్రభుత్వం అయితే దానిని నడిపిస్తున్నది అంబానీ, ఆదానిలు దేశంలో సంపద మొత్తం ఇద్దరి చేతుల్లో ఉంటూ భారతదేశంలో ముఖ్య ప్రభుత్వ సంస్థలు రైల్వే, ఎయిర్పోర్ట్, ఎల్. ఐ. సి, సముద్ర పోర్టులు, ప్రభుత్వ రంగ కాంట్రాక్టర్లన్నీ బడా ప్రైవేట్ కార్పొరేట్ అంబానీ, ఆదానీలకు అమ్ముతున్న మోడీ సర్కార్. చివరికి మోడీ, అమిత్ షా లు అనుసరిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలకు మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గంధసిరి శ్రీనివాస్. తగరం తిరుపతి, మాలోత్ కిషన్ నాయక్, కట్ల కృష్ణయ్య. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, మహబూబాబాద్ డివిజన్ నాయకులు సామ పాపయ్య, బిక్షపతి, రవి, వీరన్న, అఖిల. ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు, వీరేందర్. దేవమణి స్వరూప, ఝాన్సీ,నాగమణి, విజయ సునీత ఆశ వర్కర్స్ నిర్మల,సుజాత, కలమ్మ, సునీత, హేమలత, శ్రీలత, విజయ, అనుష, శాంతి, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.




## మల్నాడు కిచెన్‌లో డ్రగ్స్ పట్టుకున్న ఈగల్ టీం

**తొవ్వ : 9 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**
కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ లో డ్రగ్స్ సరఫరా చేస్తూ ఈగల్ టీంకి చిక్కిన రెస్టారెంట్ యజమాని, అతని స్నేహితులు.అరెస్టైన ఆరుగురిని మల్నాడు యజమాని సూర్య, అతని ఐదుగురు స్నేహితులు యశ్వంత్, జశ్వంత్, నవదీప్, పవన్ మరియు రాహుల్.సూర్య వద్ద నుండి కొకైన్, %వా+% ఖుషి గంజాయి, ఎక్స్‌ప్రెస్ మాత్రలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.హైదరాబాద్ లో రెస్టారెంట్లు, హోటళ్లు, పబ్బులను నిర్వహిస్తున్న నిందితులు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావు అరెస్ట్

**తొవ్వ : 9 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



HCA సభ్యులందరిని అదుపులోకి తీసుకున్న సీఐడీ.ఐపీఎల్ టీకెట్ల వ్యవహారంలో విజిలెన్స్ రిపోర్ట్ మేరకు సీఐడీ చర్యలు.HCA ప్రెసిడెటంట్ హోదాలో HCA ఫ్రాంచైజీని బెదిరించరని అభియోగం.20 శాతం టికెట్లు ఫ్రీగా ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేసినట్టు ఆరోపణలు.లేదంటే మ్యాచ్ జరగనిబోమని బెదిరించినట్లు ఆరోపణలు.HCA ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు ఇచ్చేందుకు ఒప్పుకున్న HCA .తనకు వ్యక్తిగతంగా 10% టికెట్లు కావాలని డిమాండ్ చేసిన జగన్మోహన్ రెడ్డి.లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీకి తాళాలు వేసిన %ఎజూ% సిబ్బంది.HCA ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ. HCAపై చర్యలకు సిఫారసు చేసిన విజిలెన్స్.

## వన మహోత్సవం ప్రకృతితో ప్రేమను నేర్చుకున్న విద్యార్థులు



**తొవ్వ,కేసముద్రం,జూలై 09:**
కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ లో నిర్వహించిన వన మహోత్సవం ఒక స్ఫూర్తిదాయకమైన, ఆనందభరితమైన కార్యక్రమంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పరిమి నవీన్ విద్యార్థులుతో మాట్లాడుతూ ఎంతో ఉత్సాహంగా పచ్చదనాన్ని పెంపొందిం చాల్సిన బాధ్యతను చాటిచెప్పారు. ప్రతి మొక్క, ప్రతి వృక్షం మనకు ప్రాణవా యువు అందించే జీవనదాత. ఈ విషయాన్ని మా చిన్నారులు హృదయపూర్వకంగా అర్థం చేసుకుని, తాము నాటిన మొక్కలను సంరక్షించాలని ప్రమాణం చేయించారు. విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతాయుతమైన మనస్తత్వం, పర్యావరణ సంరక్షణ పట్ల అవగాహన పెరిగింది. పచ్చదనమే అభివృద్ధికి మార్గం అనే సందేశం ప్రతి విద్యార్థి హృదయంలో నాటబడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్, రమేష్, కృష్ణ ,సురేందర్ ,నరసయ్య విద్యార్థులు పాల్గొన్నారు

## చిన్నారి నిత్యశ్రీ కి సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం పట్టు వస్త్రాల బహుకరణ

**తొవ్వ, కేసముద్రం,జూలై 09:**



కసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన కందునూరి కవిత-మహేష్ గౌడ్ దంపతుల కుమార్తె నిత్యశ్రీ గౌడ్ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి నిత్యశ్రీ కి నూతన పట్టు వస్త్రాలు బహుకరించి,చిన్నారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు అందజేసి చిన్నారి ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని నిత్యశ్రీ ని సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రవి కళ్యాణ్,వెంకట్ గౌడ్,హర్యానాయక్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అన్నిరకాల పరికరాలుఅందిస్తుంది

**మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి**

**తొవ్వ, ఇబ్రహీంపట్నం, 9 జులై**



మంచాలమండలం .ఆరుట్లగ్రామంలోని రైతు వేదికలో .వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో. జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంచాల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరే.హన్మంత్.రెడ్డి.మంచాల. మండలంఎంపిడిఓధికారిఅన్నాంశంకర్. ఈసందర్భంగా.చైర్మెన్.హన్మంత్.రెడ్డి.మాట్లాడుతూ.రైతులుభూములుసాగుచేసుకోవటానికిపనికివచ్చేఅన్నిరకాలపరికరలు.సబ్సిడీపైరాష్ట్రప్రభుత్వంఅందిస్తుంది.అన్నారురైతులు.ఈ.అవకాశాన్ని.వినియోగించుకోవాలి.అని.అన్నారు.తెలంగాణ.రాష్ట్రకాంగ్రెస్.పార్టీ.ప్రభుత్వం.రైతులకు.అండగా.ఉండే.ప్రభుత్వం.అన్నారు.ఈ కార్యక్రమంలో మంచాల మండలం వ్యవసాయ ఏఈఓ అధికారి సాయి వాణి ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి.వెంకటేష్ ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై 09:**



ఖానాపూర్ మండలంలోని నాజీ తండా గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు కీరు నాయక్ తల్లి పిక్లేమ్మ మృతి చెందడం జరిగింది. ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య. ఈ కార్యక్రమంలో నాజీతండా తాజా మాజీ సర్పంచ్ బాల కిషన్, వేప చెట్టు తండా తాజా మాజీ సర్పంచ్ భూక్య పద్మ-వెంకన్న, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొంటున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్ దగ్ధం



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై,09:**
ఖానాపూర్ మండలంలోని మనుబోతుల గడ్డ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తేజావత్ బాలు నాయక్ గారి స్వరాజ్ ట్రాక్టర్ ను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు డీజిల్ పోసి అగ్గిపుల్లతో అంటించారు. విషయం తెలుసుకున్న ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు బాలు గారిని పరామర్శించి ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎస్సై గారితో మాట్లాడి దీనికి బాధ్యులైన వారిని వీలైనంత తొందరలో పట్టుకోవాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో ఎంపీపీ గారితో స్థానిక మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లెపు శ్రీను సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ సిద్ది సత్యనారాయణ లాలు కిస్టు, ఈర్యానాయక్ ,ఓర్సు పరశురాం, గుగ్రం యాకాంతం సది ,కుమార్, ప్రశాంత్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు టీడబ్ల్యూజేసంఘీభావం




**జనం స్ఫూర్తి, ప్రతినిధి, ఖానాపూర్, జూలై 09:**
సార్వత్రిక సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. బుధవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమైన వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన మహా ర్యాలీ లో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, ఉపాధ్యక్షులు ఈర్ల సురేందర్, కోశాధికారి గాయపు రాజు రెడ్డి, చిలువేరు శ్రీకాంత్, గుర్రాల శ్రీనివాస్, సదిరం కుమార్, ఎండీ.అక్మల్ పాషా, మోడం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను వ్యతిరేకించాలి

## కామ్రేడ్ మొడెం. మల్లేష్




**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై, 09:**
ఈరోజు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని, దేశంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, నెలకు 26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అందరికీ విద్య వైద్యాన్ని అందించాలని, సంవత్సరానికి ?200 రోజులు ఉపాధి హామీ కూలికి పనులు కల్పించాలని రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకాలను ఆపివేయాలని తదితర డిమాండ్ల తో ఈరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇవ్వగా ఆ పిలుపులో భాగంగా ఏఐఎఫ్టియు (న్యూ) ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో సమ్మె విజయవంతం కోసం కృషి చేయడం జరిగినది. ఈ సమ్మె సందర్భంగా అన్ని వర్గాల కార్మికులను కలుపుకొని వరంగల్ సెంటర్లో జరిగిన ప్రదర్శనలో ఏఐఎఫ్టియు (న్యూ) అధ్యక్షులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్, నాయకులు బైరబోయిన ఐలయ్య, గంట శంకర్, సమ్మన్న, రామిరెడ్డి మరియు ట్రాన్స్పోర్ట్ హామాలి కార్మికులు సుమారుగా 100 మంది ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) తరపున పాల్గొన్నారు.దుగ్గొండి మండలంలోని గిర్నిబావి సెంటర్లో ఉండబడిన న్యూ ముబారక్, వెంకటేశ్వర రైస్ మిల్స్ మరియు ఐరన్ షాప్ హమాలి వర్కర్స్, ఆటో యూనియన్ కార్మికులు రైతుకూలీ సంఘం నాయకులు భూమా అశోకు, మోడం శ్రీలత, గాదం రవి,రవికుమార్, చిరంజీవి రాజేష్, కుమార్ స్వామి, సురేష్, సుమారు 60 మంది కార్మికులు తమ తమ ఇండస్ట్రీల గేటు ముందు నిరసన తెలియజేసి పనులు బంద్ చేసి గిర్నిబావి సెంటర్లో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. సమ్మె నిర్వహించినారు. మహేశ్వరం ఏరియా కమిటీ లోని అశోక, బండారి, ఉమాపతి, తదితరు ఇండస్ట్రీలో పనిచేయుచున్న 50 మంది కార్మికులు తాము పనిచేయుచున్న ఇండస్ట్రీల ముందు నిరసన తెలియజేసి నర్సంపేట సెంటర్ కు చేరుకొని నర్సంపేటలో జరిగిన ప్రదర్శనలో బాస రాజేందర్, మేక రాజన్న, కోలిపాక మొగిలి, సదానందం తదితరులు పాల్గొన్నారు. ఎం జె ఆర్ ఏరియా కమిటీ లోని ఎంజిఆర్ మిల్, గోపికృష్ణ ఇండస్ట్రీ హమాలీ కార్మికులు తాము పనిచేసే పరిశ్రమల ముందు నిరసన తెలియజేసి అనంతరం నర్సంపేటలో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్నారు. రొట్టె శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్ పెద్దమనుషులు మరియు సభ్యులు 70 మంది పాల్గొన్నారు.చింతగడ్డ తండా ఏరియా కమిటీ లోని ఉమాశంకర్ ఉషా కిరణ్ ఇండస్ట్రీలో పనిచేయుచున్న 30 మంది హమాలి కార్మికులు తమ ఇండస్ట్రీ ముందు నిరసన తెలియజేసి నర్సంపేట లో జరిగిన ప్రదర్శనలో రాజు శోభన్ రవి నాయకులు మరియు సభ్యులు 40 మంది పాల్గొన్నారు.రాజుపేట ఏరియా కమిటీ లోని శ్రీ సాయి, హరికృష్ణ, హే మాత ఇండస్ట్రీలో పనిచేయుచున్న 65 మంది హమాలీ కార్మికులు పనిచేసే ఇండస్ట్రీస్ ముందు నిరసన తెలియజేసి అనంతరం బొల్లి శ్రీనివాస్, చింతమ యాకన్న, దూడల సది, పెద్ద మనుషుల ఆధ్వర్యంలో నర్సంపేటకు చేరుకొని నర్సంపేటలో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్నారు. అశోక్ నగర్ లోని రెండు ఇండస్ట్రీలలో పనిచేయుచున్న అమాలి కార్మికులు సుమారు 45 మంది కార్మికులు పనిచేసే రైస్ మిల్ ఇండస్ట్రీల ముందు నిరసన తెలియజేసి సమ్మెలో పాల్గొన్నారు. కానాపురం మండలంలోని శ్రీనివాస విజయలక్ష్మి జై కిసాన్ మహాదేవ ఇండస్ట్రీలలో పనిచేయుచున్న హమాలీ కార్మికులు మరియు లోకల్ హమాలి కార్మికులు సుమారుగా 100 మంది కార్మికులు తాము పని చేసే రైస్ మిల్ ఇండస్ట్రీల ముందు నిరసన తెలియజేసి కానాపురం సెంటర్లో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, నాయకులు జిల్లా పోషన్న, కందుల లింగయ్య, చంద్రమౌళి, రమేష్, రవి మరియు సభ్యులు పాల్గొన్నారు. నల్లబెల్లి మండలంలోని భార్గవి ఇండస్ట్రీస్ మరియు లోకల్ రైస్ మిల్ లో పనిచేయుచున్న హామాలి కార్మికులు ఐరన్ షాప్ కార్మికులు ఫ్లై యాష్ బ్రిక్స్ కార్మికులు తాము పనిచేసే పరిశ్రమల ముందు నిరసన తెలియజేసి అనంతరం నల్లబిల్లిలో జరిగిన ప్రదర్శనలో సుమారుగా 50 మంది కార్మికులు పాల్గొన్నారు రైతు కూలీ సంఘంజిల్లా కార్యదర్శి ఈర్ల పైడి,మరియు కార్మిక సంఘం నాయకులు ఈర్ల రాజు, ప్రశాంత్, స్వామి, సాగర్ తదితరులు పాల్గొన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో ఏఐ ఎఫ్ టీ యు (న్యూ) ఆధ్వర్యంలో కార్మికులు పనిచేసే పరిశ్రమల ముందు మరియు మార్కెట్ హమాలీ కార్మికులు రైస్ మిల్ హమాలీ కార్మికులు పనులు బంద్ చేసి నిరసన తెలియజేసి సమ్మెలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో శివరాత్రి కుమార్ స్వామి రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మరియు కార్మిక సంఘం నాయకులు తోట వెంకన్న సభ్యులు పాల్గొన్నారు.ఈరోజు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సార్వత్రిక సమ్మె సందర్భంగా నర్సంపేటలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు గెస్ట్ హౌస్ నుండి పాకాల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ ర్యాలీలో ఏఐఎఫ్టియు న్యూ కార్మికులు సుమారు 300 మంది పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయూ (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం, రాష్ట్ర నాయకులు రుద్రారపు ఎల్లన్న, మరియు సంఘం నాయకులు మంద మల్లయ్య, మెరుగు జనార్ధన్, రొట్టె శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, రమేష్, దూడలసది, బాస రాజేందర్, కొల్పాక మొగిలి, చెక్క సదానందం, శివరాత్రి కుమారస్వామి బూఖ్య రాజు ,రవి శోభన్ తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో వివిధ షాపులలో పనిచేయుచున్న హమాలీ కార్మికులు, మరియు పొగళ్లపల్లిలో రైస్ మిల్ లో పనిచేయుచున్న హమాలీ కార్మికులు సమ్మె సందర్భంగా నిరసన తెలియజేసి ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బోర్ర ఆనంద్ కార్మికులు రవి, రమేష్ ,చందర్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులపై పోరాటం

**రంగారెడ్డి రాజేంద్రనగర్ తోవ్వ ప్రతినిధి:**





సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతం రామ్ చరణ్ ఆయిల్ మిల్ దగ్గర 70 బైక్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ పరిశ్రమల మీదగా అరంఘర్ చౌరస్తా శివరాంపల్లి దానమ్మ దోపిడిమీదగా. దుర్గా నగర్ చౌరస్తా నుండి కాటేదాన్ సప్న థియేటర్ దగ్గరికి చేరుకున్నది అక్కడ నుండి పాదయాత్ర చేస్తూ సిఐటియు కార్యాలయానికి చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సభ. లో పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒకవైపు దేశం అంతా తమ హక్కుల రక్షణ కోసం, లేబర్ కోడ్ల రద్దు కోసం జూలై 9న సార్వత్రిక సమ్మె చేస్తుంటే కార్మిక సంఘం అని చెప్పుకునే బి ఎం ఎస్ కార్మిక సమ్మెలో పాల్గొనకుండా ఇది రాజకీయ సమ్మె అంటూ కుంటి సాకులు చెప్పడం కార్మికులకు ద్రోహం చేయడమేనని ఆయన పేర్కొంది.. పనిగంటలు 8 నుండి 10 గంటలకు అవసరమైతే 12 గంటలకు పెంచుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడులలో, రాష్ట్ర ప్రభుత్వం జీవో 282 ద్వారా చెబితే వారానికి 48గంటలు దాటదని కేంద్ర బీజేపీ ప్రభుత్వం మరియు %దీమీ% కార్మిక సంఘం చెప్పడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం.. వారానికి 48 గంటలు దాటితే ఓవర్ టైం పేమెంట్ వస్తుందని చెప్పారే తప్ప వారానికి 48 గంటలు మాత్రమే పనిచేయాలని కానీ, వారానికి మూడు రోజులు సెలవులు ఇస్తారని కానీ లేబర్ కోడ్ లలో ఎక్కడా చెప్పలేదని సత్యం కండ్లున్న ఈ కబోధులకు. కనబడటం లేదా అని సిఐటియు ప్రశ్నిస్తుంది.. రోజుకు 10 నుండి 12 గంటలు పని చేయాలని 6 గంటల తర్వాతే బ్రేక్ ఉంటుందని ప్రభుత్వం రాతపూర్వకంగానే చెబుతుంటే కార్మికుల తరపున మాట్లాడాల్సిన ఈ దివాలాకోరులు ప్రభుత్వానికి, కార్పొరేట్లకు మద్దతు పలకడం కార్మికుల పట్ల వీరికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది.. ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు రూ.178/-(నెలకు 4628/-) ఉంటే చాలని చెప్పిన మోడీ ప్రభుత్వం వీరికి ఆదర్శమట%ా%వేతనాల కోడ్ కు సామాజిక భద్రత కొడుకు తేడా తెలవని ఈ తేడా గాళ్ళకు వేతనాలకోడు రూల్స్ లో కనీస వేతనాల నిర్ణయంలో డాక్టర్ ఆక్రాయిడ్ ఫార్ములాను కానీ, సుప్రీంకోర్టు రాప్తా కోస్ %డ% బ్రెస్ట్ కేసులో ఇచ్చిన తీర్పును గాని పరిగణలోకి తీసుకోకపోగా ఫ్లోర్ లెవెల్ కనీస వేతనం గురించి చెప్పి ఎన్ని సంవత్సరాలకు ఒకసారి వేతనాలు పెరగాలని పేర్కొనకపోవడం కార్మికులను మోసం చేయడమే%ా%ఇటువంటి కోడ్ ను బిజెపి ప్రభుత్వం మరియు వారి అనుబంధ యూనియన్ %దీమీ% సమర్థించడం సిగ్గుచేటు. వాస్తవాన్ని కప్పిపుచ్చి ఐదు సంవత్సరాలకోసారి కేంద్ర ప్రభుత్వమే కనీసం పెంచుతుందని బీజేపీ. కేంద్ర ప్రభుత్వం %దీమీ% వారు చెప్పడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం.సామాజిక భద్రత కోడ్ బాగుందని చెప్పే వీరికి ఈ కోడ్ లో 12 శాతంగా ఉన్న పీఎఫ్ ను 10 శాతానికి తగ్గిస్తామని సెక్షన్ 16(1)ప్రకారం ఈ 10 శాతం కూడా తగ్గించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చింది కనబడలేదా? సెక్షన్ 15(1)(%వ%) ప్రకారం ఈపీఎఫ్, ఈపీఎస్, ఈ డి ఎల్ ఐ లను తనకు అవసరమైన విధంగా మార్చేందుకు, ఈఎస్ఐ కాంట్రిబ్యూషన్ రేటును నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వానికే అధికారం కట్టబెట్టిన విషయం వీరు చదవలేదా? అని సిఐటియు ప్రశ్నిస్తున్నది%ా% దీంతో ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డును, ఈఎస్ఐ గవర్నింగ్ బాడీని నామమాత్రం చేస్తున్న విషయం వీరికి అర్థం కాలేదా. గిగ్ వర్కర్స్ కు, కొంతమంది అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తున్నట్లు ఫోజు పెట్టి మొత్తం కార్మికుల సామాజిక భద్రతని నాశనం చేసే ప్రభుత్వ విధానం వీరికి నచ్చడం వీరి దివాలా కోరుతనానికి నిదర్శనం.ఈ కోడ్ ల వల్ల యాజమాన్యాలు పర్మనెంట్ ప్లేస్ లలో ఫిక్స్ టర్మ్ కార్మికులను పెట్టుకొని యదేచ్ఛగా దోపిడీ చేసుకోవడానికి వీలు కల్పిస్తున్నారు.. 300 మంది లోపు కార్మికులు ఉన్న కంపెనీలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే కార్మికులను తొలగించడానికి, లే ఆఫ్, మూసివేతలకు యాజమాన్యాలకు లైసెన్స్ ఇచ్చింది పారిశ్రామిక సంబంధాల కోడ్. అంతేకాక మెడికల్ కారణాలతో కార్మికుని తొలగిస్తే అది రిట్రించ్మెంట్ క్రిందికి రాదని సెక్షన్ 2 (3)లో పేర్కొన్నారు. మెడికల్ అన్ ఫిట్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలతో కార్మికులను తొలగించే అవకాశం యాజమాన్యాలకు ఇస్తే అది.బీజేపీ. %దీమీ% కు నచ్చుతుందట.ఈ కోడ్ యూనియన్ల ఏర్పాటును, రిజిస్ట్రేషన్ ను, రిజిస్ట్రేషన్ కొనసాగింపును కఠిన తరం చేస్తుంది. ఇంతటి ప్రమాదకరమైన అంశాలు పొందుపరిచిన ఈ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులు సమ్మెకు పిలుపునిస్తే అది బి ఎం ఎస్ వారికి రాజకీయ సమ్మెగా కనబడుతుంది అంటే వీరిని ఏమనాలో కార్మికులే నిర్ణయించాలి%ా%బిజెపికి అంటగాగే బిఎంఎస్ వారి నుండి ఇంతకంటే ఏమి కొత్తది ఆశించగలం.. అందుకే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతనం రూ.26,000 కు పెంచాలని, ప్రభుత్వ రంగ విద్యా వైద్యం.పరిశ్రమలను ప్రైవేటు చేయొద్దని తదితర ప్రజోపయోగ డిమాండ్లపై జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సమ్మెలో %ఱత్‌బవ% ట్రేడ్ యూనియన్., ఈ సమ్మెలో పాల్గొంటూ తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ 282 జీవోను అమలు చేస్తున్నట్టు పని గంటలు పెంచుతున్నట్టు జీవోను విడుదల చేసి అమలు జరపడం కోసం ప్రయత్నం చేస్తుంది వెంటనే ఆ జీవను రద్దు చేయాలి లేకపోతే బీజేపీకి కాంగ్రెస్కు తేడా ఏంటి అని నా ప్రశ్నించారు అలాగే ఎన్నికల్లో మేనిఫెస్టో ఇచ్చినటువంటి వాగ్దానాలు కార్మికులందరికీ అమలు జరపాలి ఆరు గ్యారెంటీలు అమలు జరపాలి లేని పక్షంలో రాష్ట్రంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్.కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి పిసికే భాస్కర్. ఇండస్ట్రీ నాయకులు ప్రవీణ్. సచిన్. కిషోర్. ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల కార్యదర్శి కాలే రాజు ఇమ్రాన్ ఎం రమేష్. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి వెంకటయ్య. బుగ్గన. రెక్య నాయక్. విజయ్ . శ్రీనివాస్ .యాదయ్య. రంగన్న. సిఐటియు సీనియర్ నాయకులు ఎన్ జంగయ్య. జిహెచ్ఎంసి యూనియన్ నాయకుల ఎస్ మోహన్. అంజయ్య. ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు. లక్ష్మీరాణి. సబిత. అంగన్వాడి యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు. అనిత. శోభన. బేగం. సుమలత. కాటేదాన్ రామ్కీ డంపింగ్ యార్డ్ దానమ్మ జోడి డంపింగ్ యార్డ్ యూనియన్ నాయకులు బాలకృష్ణ. మోహన్. శంకర్. ముజాహిద్ ఖాన్. జహంగీర్ .ఇమ్రాన్. కాటన్ శానిటేషన్ యూనియన్ నాయకులు బాబు. రమ్య.ఈరోజు తో పాటు 300 మంది కార్మికులు పాల్గొని సభలో ర్యాలీలో పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళా శక్తి సంబరాలు”



**తొవ్వ,కేసముద్రం ,జూలై 09:** తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం వారికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధిచెందే విధంగా ఇందిర మహిళా శక్తి క్యాంటీన్, సంఘాల సభ్యులు చనిపోతే 10 లక్షల ఏర్పాటు, వారికి వ్యాపారం చేసుకోవడం కోసం రుణాల,ఆర్థిక ఎదగలను తెలంగాణ రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది దీనిలో భాగంగా “తెలంగాణ సంస్కృతి సారధి” కొమిరె వెంకన్న కళా బృందం పాల్గొని మహిళల చైతన్య కోసం కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అంబేద్కర్ సెంటర్లో బుధవారం పాటలు ద్వారా ప్రజలను చైతన్య చేశారు.ఈ కార్యక్రమంలో కళాకారులు బండ వెంకన్న,మిట్టగడుపుల భరత్ ,మిమిక్రి సురేష్,వంగూరి శ్రీనివాస్,జిన్నా ప్రవీణ్ కుమార్, దేశెట్టి పోతురాజు, అశ్విని, చెడుపాక కవిత, ఈసం సిందూజ, యాకూషవాలి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

## సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూలై 09**
స్వాతంత్రోద్యమ స్ఫూర్తితొ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నిరంకుశ చట్టాల రద్దుకై కార్మిక లోకమంతా తిరగబడాలని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా రామన్నపేట సిపిఎం సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమ్మె కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చే విధంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోట్లుగా రూపొందించి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను దోచుకోవాలన్న కుట్ర చేస్తుందని అన్నారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అనేక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర పోరాటాన్ని తలపించేలా కోట్లాదిమంది కార్మికులు సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వకుండా ,ఆరోగ్య భద్రత కల్పించకుండా కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమంటూ వట్టి మాటలు చెబుతూ కార్మికులకు రాజ్యాంగబద్ధంగా మేలు చేసే చట్టాలను నిర్వీర్యం చేసి ఆదాని అంబానీలకు లబ్ధి చేకూర్చే కోడ్ ను తీసుకురావడం హేయమైన చర్య అని, బిజెపి ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నిరంకుశ చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో 8 గంటల పని విధానానికి స్వస్తి చెప్పి 10 గంటల పని విధానానికి రేవంత్ ప్రభుత్వం ఆజ్యం పోయడం తగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజల వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల కార్మికులు ప్రజలు భాగస్వామ్యమై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్,బావండ్లపల్లి బాలరాజు,మీర్ ఖాజా అలీ,నాగటి ఉపేందర్, మేడి గణేష్, తొలుపునూరి శ్రీనివాస్,ఆవనగంటి నాగేష్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బందెల బిక్షం, నకిరేకంటి రాము, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత, గ్రామపంచాయతీ కార్మికుల మహిళా కన్వీనర్ మంచాల రేణుక, నాయకులు గాదె కృష్ణ,మునికుంట్ల లెనిన్, గంటెపాక శివకుమార్,పుట్టల ఉదయ్ కుమార్,శానగొండ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సన్మానించిన జర్నలిస్టులు,

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 9,**



మహబూబాబాద్ జిల్లా లోని కురవి మండల కేంద్రంలో ఈ నెల 5, 6వ తేదీలో జరిగిన సీపీఐ జిల్లా మహాసభల్లో భాగంగా జిల్లా నూతన కమిటీ ఎన్నికల్లో మూడవ సారి సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన నల్లు సుధాకర్ రెడ్డిని బుధవారం కురవి మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో కురవి మండల పాత్రికేయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సి. హెచ్. శ్రీనివాస్, మాట్లాడుతూ జర్నలిస్టులకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటూ ప్రభుత్వ పథకాల్లో సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్, జిల్లా కమిటీ కౌన్సిల్ సభ్యులు అనుగోజు పూర్ణ చందర్ రావు, పాత్రికేయులు వెంకన్న, గణేష్ తదితరులు ఉన్నారు.

# కార్మిక హక్కులను హరించే జీవోలను వెంటనే రద్దు చేయాలి

## సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ్మ



**యాదద్రి జిల్లా: రామన్న పేట: తోవ్వ ప్రతినిధి: జులై 09**

జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేస్తూ జీవో. నెం .282 ను రద్దు చేయాలి అసంఘటిత రంగ కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరిగె.నరసింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రోజున రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన బైక్ ర్యాలీ సమ్మె నిర్వహిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి. నరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని సమయాన్ని 10 గంటలకు మారుస్తూ జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేసిందని వాటిని కార్మికుల ఐక్య పోరాటంతో తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు కార్మిక చట్టాలను యధావిదంగా కొనసాగించాలని కనీస వేతనం 26,000 మరియు కనీస పెన్షన్ నెలకు 5000 రూపాయలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని ప్రభుత్వం రంగ సంస్థలను అన్ని 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలని స్టీమ్ వర్కర్లను క్రమబద్ధీకరించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వెంటనే పర్మినెంట్ చేయాలని ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులైన లారీ, ఆటో మరియు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని భారీగా పెంచిన ఇన్సూరెన్స్ చార్జీలను తగ్గించాలని పోలీస్ మరియు ఆర్టిఏ అధికారుల బెదిరింపులను ఆపాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జరిగిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గౌరిగే నరసింహ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కళ్ళెం రాంచందర్, పట్టణ కార్యదర్శి రచ్చయాదగిరి , ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు, బత్తుల సత్తయ్య , శివరాత్రి సమ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కందుకూరు దుర్యోధన పెండం నరసింహ, రైతు సంఘం నాయకులు ఊటుకూరు కృష్ణ,సిహెచ్ మల్లేశం, కళ్లెంయాదగిరి, కడమంచి జగన్నాథం, ఏనూతల రమేష్, అమాలి కార్మికులు తోటకూర అంజయ్య, బండ స్వామి, మోటార్ నగేష్, గౌరిగే రవి, చొప్పరి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం బిల్డింగ్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 09**

రామన్న పేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం కి కొమ్మాయిగూడెం మహిళా సంఘాల విబీకేలు ఎర్ర.స్వప్న, వీరమల్ల సురేఖ మరియు బాలగోని సంధ్య,ఎర్ర సుమలత, కల్లూరి రేణుక, బాతుక పద్మ, గురిజాల సునీత లు మహిళా సంఘం బిల్డింగ్ కావాలని వినతి పత్రం అందచేశారు, ఈ సందర్భంగా విబికే లైన ఎర్ర స్వప్న, వీరమల్ల సురేఖలు మాట్లాడుతూ, కొమ్మాయిగూడెంలో 42 మహిళా సంఘాల వారు మీటింగులు జరుపుకొనుట కొరకు, మహిళా సంఘాల బుక్కులు, ఇతర సామాగ్రి భద్రపరుచుట కొరకు



ఒక బిల్డింగ్ కావాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి స్థలం చూసుకొండి బిల్డింగ్ సాంక్షన్ చేపిస్తానని మాట ఇవ్వగా ప్రక్కనే ఉన్న మారేపల్లి మల్లారెడ్డి ఎక్కడైనా గవర్నమెంట్ స్థలం ఉంటే చూద్దామని, లేదంటె ఏదైనా ఆలోచన చేసి మీ మహిళా సంఘం బిల్డింగ్ కొరకు నా వంతు సహాయం చేసి బిల్డింగ్ ఏర్పాటు అయ్యేలా చేస్తానని చెప్పారని అన్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘం బిల్డింగ్ ఏర్పాటుకి సహకారం చేస్తామన్న ఎమ్మెల్యే వీరేశం కి, మారేపల్లి మల్లారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.

# కేసముద్రంలో ఘనంగా ఎబివిపి వ్యవస్థాపక దినోత్సవం

**తొవ్వ,కేసముద్రం, జూలై 09:**

కేసముద్రం మున్సిపాలిటీ ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల వద్ద నగర కార్యదర్శి మరియు కేసముద్రం జోనల్ ఇంచార్జ్ నునావత్ గణేష్ ఆధ్వర్యంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగిలి ముఖేష్ మాట్లాడుతూ భారత దేశంలో దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే ఏకైక విద్యార్థి సంస్థ ఏదైనా ఉందని భూతద్దం పెట్టి వెతికితే మనకు కనపడే ఏకైక విద్యార్థి సంస్థ అని ,ప్రపంచవ్యాప్తంగా విద్యార్థుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని ఏబీవీపీ ప్రపంచంలోనే నంబర్ వన్ విద్యార్థి సంస్థ అని, రాజకీయ పార్టీలకు అతీతంగా ఉందని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత దేశంలోని విద్యార్థి సంఘానికి నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని భావించి, 1949లో, జూలై 9న ఏబీవీపీ రాజ్యాంగబద్ధంగా స్థాపించబడిందని ఆయన అన్నారు. విద్యార్థుల అభివృద్ధి, జాతీయ పునర్నిర్మాణం అనేవి ఏబీవీపీ యొక్క మూడు పదాలు – జ్ఞానం, వ్యక్తిత్వం మరియు ఐక్యత – లక్ష్యాలు అని ఆయన అన్నారు. ఏబీవీపీ అనేది సూత్రప్రాయమైన సంస్థ అని, ఇది జాతీయవాద సూత్రంపై నడుస్తుందని, జాతీయ ప్రయోజనాలకు



సంబంధించిన అంశాలపై రాజీ పడదని దేశవ్యాప్తంగా విద్యా రంగ సమస్యలను పరిష్కరించడానికి అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించామని ఆయన అన్నారు. ఈ జాతీయ ఉద్యమానికి మెరుగైన దిశానిర్దేశం చేయడానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఏబీవీపీలో చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ నాయకులు భూక్యమహేష్ ,చాణిక్య ,అజయ్ వరుణ్ , సాయి దత్త వొకేషనల్ కాలేజ్ మరియు ప్రభుత్వ జూనియర్ విద్యార్థినిలు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**యాదాద్రి జిల్లా :వలిగొండ :తోవ్వ ప్రతినిధి :జూలై 09**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం భువనగిరి నల్గొండ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైళ్ల గణపతి రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు వెంకటేశం,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు,ఐద్వా మండల కార్యదర్శి బూడిద మనమ్మ, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండె నరసింహ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, కలుకూరి రామచందర్,కొండే కిష్టయ్య,ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు రుద్రపల్లి రామలింగం,జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము స్వామి, జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు చేగురి నరసింహ, కల్లుగీత కార్మిక మండల గౌరవ అధ్యక్షులు రేకల లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు పలుసం స్వామి, చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గర్దాసు నరసింహ, కెవిపిఎస్ మండల అధ్యక్షులు వేముల అమరేందర్, లతో పాటు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**యాదాద్రి జిల్లా : రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 09**

రామన్నపేట మండలంలోని సిరిపురం, కొమ్మాయిగూడెం,రామన్నపేట మండల కేంద్రం,దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం, కుంకుడుపాముల గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు కట్టించాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం ఉందన్నారు.ఇందిరమ్మ రాజ్యాంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల నేరవేరుతుంది అని అన్నారు.గడిచిన ప్రభుత్వంలో ఇండ్లు కట్టించలేదు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు.
ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలు లేవు ప్రతి పేద వారికి మేలు చేయడమే లక్ష్యం.ముఖ్యమంత్రి కి మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు.

# హైదరాబాద్ రవీంద్రభారతిలో రెడ్డి జాగృతి కార్యక్రమం



**తొవ్వ : 9 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**

ఆకాశమే హద్దుగా వివిధ రంగాలలో ప్రగతి సాధించిన సత్తా చాటిన రెడ్డి బంధువులను సత్కరించుకునే మహెూన్నత కార్యక్రమం రెడ్డి జాగృతి ఫౌండర్ నెంబర్ నిరుడు దయాకర్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టం గారి మాధవ రెడ్డి గారు, రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి , మహిళా అధ్యక్షురాలు పో రెడ్డి కవితా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేక సోమిరెడ్డి , ఫౌండర్ నెంబర్ మధుసూదన్ రెడ్డి, పుల్లారెడ్డి రవీందర్ రెడ్డి , నల్గొండ గద్దర్ నర్సిరెడ్డి , పద్మా రెడ్డి, లతా రెడ్డి , నూకల పద్మా రెడ్డి, తనుజా రెడ్డి, నవనీత రెడ్డి, స్వప్న రెడ్డి, స్వాతి రెడ్డి, దీపికా రెడ్డి, రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.
స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేస్తాం

# టిఎస్‌సి వి రాష్ట్ర అధ్యక్షుడు

## హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి



**జూలై 9,సంస్థాన్ నారాయణపూర్ :**

మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ సామాజిక చైతన్యత కార్యకర్తలు యువకులు రాష్ట్రవ్యాప్తంగా జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డ్ నెంబర్స్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా పోటి చేయడానికి ముందుకొస్తూ మమ్ములను సంప్రదిస్తున్న సందర్భంగా కార్యకర్తల అభిప్రాయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో అభ్యర్థుల నిలబెడుతున్నామని తెలియజేశారు అదేవిధంగా రైతు రుణమాఫీ రైతుబంధు విషయంలో రైతులకు జరుగుతున్నటువంటి అన్యాయాల పైన త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు కొల మహేష్ ముదిరాజ్, కొర్ర సాగర్,లింగం యాదవ్, సింగం కృష్ణ, గజేంద్ర, దువ్వ నవీన్, నక్కరాజు, అనుమల శ్రీరామ్, ఈసం రామకృష్ణ అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు

# జూలై 10న వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో

## జాతీయ స్థాయి మేధస్సు సంపత్తి హక్కుల అవగాహన కార్యక్రమం

### కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్

**తొవ్వ,కేసముద్రం, జూలై 9**

:ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాల వరంగల్‌లో జూలై 10న, ఆవిష్కరణ ను ప్రోత్స హించడం, సృజనా త్మకతను పరిర క్షించడం అనే అం శంపై అవగాహన సదస్సు నిర్వహించను న్నట్లు కేసముద్రం ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ విజ్ఞాన, సాంకేతిక శాఖ (డిఎస్టి), తెలంగాణ రాష్ట్ర విజ్ఞాన సాంకేతిక మండలి (టీ ఎస్ సీ ఓ ఎస్ టీ) మద్దతుతో, ఇంటెల్లెక్చు వల్ ప్రాపర్టీ రైట్స్ సెల్ (ఐ పి ఆర్ సెల్), ప్రభుత్వ పాలిటెక్నిక్ వరంగల్ ఆధ్వర్యంలో జరుగుతు న్నట్లు తెలిపారు.ఈ వర్క్‌షాప్ ముఖ్యంగా విద్యార్థులు, అధ్యాపకు లు, పరిశోధకులు, యువ ఆవిష్కారకులలో మేధస్సు సంపత్తి, హక్కుల పట్ల అవగాహన పెంపొందించడానికి ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. పేటెంట్లు, ట్రేడ్‌మార్కులు,డిజైన్లు, కాపీరైట్లు,భౌగోళిక సూచికలు వంటి అంశాలపై నిపుణుల ద్వారా ఉపన్యాసాలు, అనుభవాల మార్పిడి జరుగుతుందని,ఈ కార్యశాలలో పరిశ్రమల నుండి వచ్చిన నిపుణులు, విద్యావేత్తలు పాల్గొంటారని, పేటెంట్ దాఖలాకు సంబంధించి ప్రాక్టికల్ అవగాహనతో పాటు ఉచిత దాఖలాకు మార్గదర్శనం కూడా అందించబడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమా నికి ప్యాట్రన్ అండ్ ప్రిన్సిపాల్ డా. బైరిప్రభాకర్,ప్రభుత్వ పాలిటెక్నిక్,వరంగల్,ప్రధాన అతిథిగా ఎ. గోవర్ధన్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, సిద్దిపేట,కో-కన్వీనర్: డా. సర్వేష్ ఆర్, సంస్థాపక కార్యదర్శి పి. శ్రీనివాస్, ఈ సీ ఈ విభాగాధిపతి తోపాటు స్పెషల్ స్పీకర్స్‌సుజిత్ సహా ఫౌండర్,డా. పృథ్వీరాజ్ వల్లాలఅసిస్టెంట్ రిజిస్ట్రార్, కాకతీయ విశ్వ విద్యాలయం,డా.సర్వేష్ ఆర్, ఐపీఆర్ సెల్ కోఆర్డినేటర్,జిపిటి వరంగల్ హాజరవు తున్నట్లు తెలిపారు.పేటెంట్లు, జీ ఐ, డిజైన్లు, కాపీరైట్లకు ఉచిత దాఖలాపై సహాయం అందించబడుతుందనీ,ఈ సేవలను బి. సుజాత,పేటెంట్ ఏజెంట్ అండ్ ప్రాజెక్ట్ అసోసియేట్, టీ ఎస్ సీ ఓ ఎస్ టీ అందిస్తారని తెలిపారు. ఈ సదస్సులో అన్ని విభాగాల విద్యార్థు లు, అధ్యాపకులు పాల్గొనవచ్చని,ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదనీ,హ్యాండ్స్-ఆన్ సెషన్ల కోసం ల్యాప్‌టాప్ తీసుకురావాలనిఅ ,పాల్గొన్నవారికి ఈ సర్టిఫికెట్ అందించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు.నమోదుకోసంలింక్: https:/ /forms.gle/ TaJFCZ53mCfE5paA7అదనపుసమాచారంకోసం:Emailgptciprcell wg@gmail. coమొబైల్: 9491056452 / 9912422004 సంప్రదించాలని కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు.

## కార్మికుల శ్రమ దోపిడీకి ప్రభుత్వం చేసిన చట్టాలను సవరించాల్సిందే

### కార్మిక సంఘాల నేతల డిమాండ్ - కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె విజయవంతం




**తొవ్వ, నెల్లికుదురు, జూలై 09**

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల శ్రమ దోపిడీ కోసం ప్రభుత్వాలు చేసిన చట్టాలను సవరించాల్సిందేనని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఈసంపెల్లి సైదులు, బైసా స్వామి, వరి పల్లి వెంకన్న, పెరుమాండ్ల బాబు గౌడ్, ఇరుగు అనిల్, సుదగాని ఉపేందర్ గౌడ్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మెను కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించి, తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై కార్మికుల హక్కులు కాలరాస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ బిజెపి నేతలు చట్టాలను సవరించి పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపాలన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు నరెడ్ల ప్రవీణ్, తొట యాకయ్య, వీరలక్ష్మి, పద్మ సరోజ శ్రీదేవి సునీత విజయ మంజుల సుగుణ మహేశ్వరి కవిత ఆదిలక్ష్మి స్వరూప బొల్లం ఎల్లయ్య హనుమంతు టి ఎల్లయ్య సురేష్ సుబాన్ పుల్లయ్య పాషా ఉప్పలయ్య శ్రీను ఐలేష్ వెంకన్న కౌసల్య సునీత తదితరున్నారు.

## మా లీడర్ నీ వ్యక్తిగతంగా దూషిస్తే ఖబర్దార్

### -బిఆర్ఎస్ నాయకులకు వార్నింగ్ ఇచ్చిన భూక్యా ప్రవీణ్ నాయక్

**బయ్యారం,తోవ్వ,జులై 9.**

పాలనాపరంగా ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీని విమర్శించడంలో తప్పు లేదని వ్యక్తిగత దూషణలతో నిత్యం వాట్సాప్ లలో చెక్కర్లు కొడుతూ మా నాయకుడి మనోభావాలను దెబ్బతీస్తే ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్,రాము నాయక్,సుధాకర్ నాయక్,రవి నాయక్ హెచ్చరించారు.బుధవారం కోదండరామ ఫంక్షన్ హాలులో కాంగ్రెస్ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నన్ని రోజులు సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం చెరువుకు నీరు తీసుకువచ్చేందుకు ఏమి చేశారని నీ డిపిఆర్ ఎక్కడ పెట్టావని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ను ప్రశ్నించారు.సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి బయ్యారం మండల అభివృద్ధికి సుమారుగా 30 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో నడిపిస్తున్నారని తెలిపారు.దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకువచ్చేందుకు స్థానిక ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ముఖ్యమంత్రిని ఇతర ముఖ్య శాకల మంత్రులను కలుస్తూ వినతి పత్రాలు




ఇస్తున్నామని,రాబోయే రోజుల్లో బయ్యారం చెరువుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు ద్వారా నీటిని తరలించేందుకు కృషి చేస్తున్నామని, రైతులకు రెండు పంటలు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యం అని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలితే ఇకనుండి సహించేది లేదని మీరు పద్ధతి మార్చుకొని మెలగాలని లేనియెడల తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోడ రమేష్, ఉపేందర్,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11 కేవీ తెగిపడి షార్ట్ సర్క్యూట్ గొర్రెల దొడ్డి దగ్ధం

### 18 సూడీ గొర్రెలు మృతి. 4లక్షల నష్టం వాటిల్లిందని బాధితురాలి రోధన

### పెద్దకొర్పోలు గ్రామంలో ఘటన



**తోవ్వ, ప్రతినిధి. జులై 09**

మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో 11 కేవీ విద్యుత్ తెగిపడి గొర్రెల దొడ్డి పూర్తిగా దగ్ధం అయింది. ఈ ఘటన లో గ్రామానికి చెందిన నూకల లక్ష్మి కి చెందిన 18 సూడి పెద్ద గొర్రెలు, గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి.ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ..బుధవారం తెల్లవారుజామున పలు ఇండ్ల మీదుగా వెళ్లిన 11 కేవీ విద్యుత్ తీగ ఇన్సూరెటర్ ఫెయిల్ కావడంతో విద్యుత్ తీగ తెగిపడి గొర్రెల దొడ్డి,గొర్రెలు షార్ట్ సర్క్యూట్ తో పూర్తి దగ్ధం అయ్యాయి. దీనితో 18 సూడు గొర్రెలు, గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి.20 గొర్రెలు అస్వస్థతకు గురి అయ్యాయి.దొడ్డి పూర్తిగా దగ్ధం అయింది.మొత్తం గా నాలుగు లక్షల ఆస్తి నష్టం జరిగిందని,ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరింది. దీనితో పాటుగా గ్రామంలో ఇండ్ల మీదుగా ఉన్న 11 కేవీ లైన్ ను తొలిగించి,గ్రామ మధ్యలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ తొలిగించాలని కోరారు.ఇప్పటికే పలువురిపశువులు,మూగజీవాలు, మనుషులు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు.

## విశ్రాంతి భవనంకు 3.35 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ నేతల హర్షం

### ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సన్మానం



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 09**

మండల కేంద్రంలో నూతన విశ్రాంతిభవనం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రాష్ట్ర రహదారులు, భవనములు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధులు మంజూరు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా నేత ఆకుతోట సతీష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్ లు హర్షం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి ని మంగళవారం పలు అభివృద్ధి పనులకు కేసముద్రం విచ్చేసిన ఆయనను కలిసి వారు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గఅభివృద్ధి కోసం అహర్నికలు శ్రమిస్తున్న శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కృషివల్లే నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. అందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. త్వరలోనే నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండదండగా ఉండాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి నిధులు మండలానికి తీసుకురావడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు.

## వావిలాల గ్రామాన్ని సందర్శించిన కేంద్ర పరిశీలన బృందం



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 09**

మండలంలోని వావిలాల గ్రామాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ 2025 పనుల పర్యవేక్షణ కోసం సెంట్రల్ అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో పరిశీలనా బృందం తనిఖీ చేపట్టారు ఇందులో భాగంగా గ్రామంలోని అంగన్వాడి స్కూల్, గ్రామపంచాయతీ, దేవాలయా ప్రాంతం, సెగ్రిగేషన్ షెడ్డు, ఇంకుడు గుంతల నిర్మాణం ,స్వచ్ఛభారత్ యొక్క అమలు విధానంపై సర్వే నిర్వహించారు. పరిశీలనలో రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దల సురేష్ , సూపర్వైజర్ బి మధుకర్, రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్ ఎస్ రవిచంద్ర, డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు , ఇంచార్జ్ఎంపీడీవో బానోత్ పద్మ జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ డిస్టిక్ కోఆర్డినేటర్లు శ్రవణ్, రవికుమార్ స్కూల్ యాజమాన్యం, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, చుక్కల ప్రవీణ్, మచ్చ వెంకటేష్, కదారి ఉమేష్, గ్రామస్తులు తదితరులున్నారు.

## ఎరువులు,పురుగు మందుల షాపుల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

### -వ్యవసాయ అధికారి రాంజీ



**బయ్యారం,తోవ్వ,జులై 9.**

మండలంలోని రామచంద్రపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంజీ, తాహశీల్దార్ నాగరాజు,ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం పలు ఎరువులు పురుగుమందుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రామచంద్రాపురం గ్రామంలో సన ఫర్టిలైజర్స్,శ్రీరామ ఫర్టిలైజర్,విత్తన షాపులకు సంబంధించిన విత్తన ఎరువుల గోదాములను పరిశీలించారు .షాపులలోని బిల్లులు,స్టాక్ రిజిస్టర్,ఈపాస్ మెషిన్,స్టాక్ బోర్డులను తనిఖీ చేశారు.ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్,ఈపాస్ మెషిన్ అప్డేట్ చెయ్యాలని రైతులకు తప్పనిసరిగా బిల్స్ ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు,విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీలో రామచంద్రపురం ఏఈఓ అఖిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

**-బయ్యారంలో కార్మిక సంఘాల నిరసన**



**బయ్యారం,తోవ్వ,జులై 9.**

దేశవ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. అనంతరం మెయిన్ రోడ్డుపై కార్మికుల నిరసన కార్యక్రమం చేపట్టి కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని నినాదించారు.అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి కార్మిక సంఘ నాయకులు టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళ కంటి సూర్యం,సిఐటియు జిల్లా నాయకులు వల్లాల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్ ల్లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధిని అవుట్ సోర్సింగ్ చేయడం స్థిరికర ఉపాధిని తీసుకురావడం ఆమోదైర్యం కాదని అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు. ఈపీఎఫ్ పెన్షన్ కనీసం 9000 రూపాయలు చెల్లించాలని వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫారసు ప్రకారం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విత్తనాలు ఎరువులు,విద్యుత్ పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలని పంటల బీమాను ప్రవేశపెట్టాలి.విద్యుత్ సవరణ చట్టం 2022 రద్దు చేయాలని విద్యుత్తు రంగంలో ప్రైవేటీకరణ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని సంవత్సరానికి ?200 రోజులు ఉపాధి హామీ ఇవ్వాలని రోజుకో 600 వేతనాలు ఇవ్వాలని అన్నారు. అందరికీ ఉచిత విద్యా వైద్యం అందించాలి. ఆరోగ్య సంరక్షణకు తాగునీరు పారిశుధ్య గృహ నిర్మాణం అంశాలపై ప్రభుత్వం హామీలు ఇవ్వాలి 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి.అడవి హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ కఠినంగా అమలు చేయాలి. జీవ వైవిధ్య చట్టం 2023 అటవీ వినియోగ చట్టాన్ని చేసిన సవరణలు ఉపసంహరించుకోవాలి.అడవి భూముల్ని పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణ అన్నిటిని తొలగించాలి.తద్వారా అటవీ భూమిని రక్షించుకోవాలి.అలానే ఈ సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలియజేస్తూ వివిధ రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజయ్య,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బండారు ఐలయ్య, ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు జగ్గన్న లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ ప్రభుత్వ రంగ కార్మికులుగా గుర్తించాలని మోడీ కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పూజల లచ్చయ్య, నంబూరి మధు, మోహన్, తుడుం వీరభద్రం,రామగిరి బిక్షం,తోకల వెంకన్న,భక్తుల ధనుంజయ,గుర్రం పూర్ణ,ఎస్.కె లతీఫ్,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు,హమాలీ కార్మికులు, ట్రాక్టర్ వర్కర్స్,ఆటో వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**ఇన్సూరెన్స్ రంగర్లో వీఘ.డి.ఐ పెట్టుబడులు రద్దు చజాలి**

**ఉద్యోగులకు పాత పెంతిన్ విదానాన్ని చీజులు చజాలి...**

**మహబూబాబాద్ ల్ఐసి బ్రాంచ్ కార్యాలయంర్లో ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నిరసన కార్యక్రమం...**




**తోవ్వ, ప్రతినిధి. జూలై 09:**

కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా 20 కోట్ల కార్మికులు ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ఐసియు మహబూబాబాద్ బ్రాంచ్ అధ్యక్షులు కామ్రేడ్ మల్లేశం. అన్నారు. బుధవారం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఒక్కరోజు సార్వత్రిక సమ్మె కు పిలుపునివ్వడం జరిగిందని దానిలో భాగంగా బ్రాంచ్ కార్యాలయంలో ఉద్యోగుల సంఘం నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమానికి మద్దతుగా సిఐటియు కార్మిక సంఘం అదే విధంగా ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఏవోఐ మద్దతు ఇచ్చారు ఈ కార్యక్రమం ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని ఎఫ్డిఐ పెట్టుబడులను విరమించుకోవాలని అదేవిధంగా పాలసీ ప్రీమియంలపై జీఎస్టీ ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని

# కుమారునీ జ్ఞాపకార్థం జీ.పీ,కి సబ్ స్టేషన్కు హెల్త్ సెంటర్కు కుర్చీలు

**విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు పుస్తకాల పంపిణీ చేసిన ఇసంపెల్లి సంధ్య సాయికుమార్**





**తొవ్వ , మహబూబాబాద్ ,జులై 09:**

తమ కుమారుని జ్ఞాపకార్థంగా ఇసంపెల్లి సంధ్య సాయికుమార్ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని గాదే రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో 4వ తరగతి చదువుతున్న పిల్లలకు ,ఉపాధ్యాయులకు ఒక నోట్ బుక్,పుస్తకం,పెన్ను ,ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామపంచాయతీకి, సబ్ స్టేషన్,హెల్త్ సబ్ సెంటర్ కు కుర్చీలు బహుకరించారు .ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి,మాట్లాడుతూ పిల్లలు ఈత కోసమని చెరువులోకి వెల్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవడం చాలా బాధాకరం,పిల్లలు తమ తల్లిదండ్రులకు చెప్పకుండా ఎవరు కూడా బయటికి వెళ్ళొద్దని ఎందుకంటే పిల్లలు కోసమే తల్లిదండ్రులు నిత్యం పరిటాపిస్తూ వారిని కాపాడుకుంటారు ఇలాంటి సందర్భం లో తల్లిదండ్రులు కు చెప్పకుండా పోవడంతో ఎన్నో రకాలైన ఇబ్బందులకు గురవుతూ తమ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారని తల్లిదండ్రులుగా ఇసంపెల్లి సంధ్య సాయికుమార్ బాధపడుతూ మరి తమ కుమారుని జ్ఞాపకార్థంతో తమ కుమారునితో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఒక నోట్ బుక్,ఒక పుస్తకం, పెన్ను జ్ఞాపకార్థంగా బహుకరించడం జరిగింది. మరొకసారి పిల్లలకు చేతులెత్తి దండం పెడుతూన్న ఎవరు కూడా తల్లిదండ్రులు తెలియకుండా ఇంట్లో నుండి వెళ్లకుడదని, పిల్లల భవిష్యత్తు కార్య నిర్వహణకు కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని చేతులెత్తి దండం పెడుతూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంతన్ రామరాజు, తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు కమ్మగాని కృష్ణమూర్తి, సీనియర్ జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు,టిజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ దీర్,సాక్షి రిపోర్టర్ యాకాంబరం,రిలయన్స్ స్టోర్ మేనేజర్ బొడ్డు మహేందం ్,కళాకారుడు మిట్టగడుపుల భరత్, వెంకన్న, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షునిగా: గట్టు మొగులయ్య



**(చౌటుప్పల్ జులై 9):**

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి కి చెందిన గట్టు మొగులయ్య తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సూదగాని హరి శంకర్ గౌడ్ లు బుధవారం నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకం తో మండల అధ్యక్ష పదవి ని ఇచ్చినందుకు తీన్మార్ మల్లన్న, సూదగాని హరిశంకర్ గౌడ్ లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీని మండల వ్యాప్తంగా విస్తరింపచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర సమన్వయ కర్త బంధారపు నరసయ్య గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ జెట్ట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్( పా) ను మర్యాద పూర్వకంగా కలిసిన జియంలు



**రామగిరి :01**

సింగరేణి సంస్థ నూతన డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్)గా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా రామగుండం రీజియన్ కు విచ్చేసిన గౌతమ్ పొట్రు,ఐ.ఎ.ఎస్ ను బుధవారం రామగుండంలోని ఇల్లందు క్లబ్ నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలకు సంబంధించిన వివరాలు, ఏరియాలో నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను డైరెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియంలు బండి సత్యనారాయణ, యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న కాంటాక్ట్ కార్మికులకు విప్లవ జేజేలు



**రామగిరి 02**

దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన కాంట్రాక్టు కార్మికుల కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యు) విప్లవ జేజేలు తెలియజేస్తుంది.ఆర్ జి - 3 డివిజన్ లో జరిగిన సమ్మె సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న. మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 29 కుదిస్తూ నాలుగు లేబర్ కోడులు తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా వారి శ్రమను అమ్మ చూస్తుందని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ రైతాంగ సంఘాలు , దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఉద్యోగస్తులు రైతులు తమ నిరసన తెలియజేయడం జరిగిందనీ ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ఇలాంటి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక చట్టాలను అమలుకు పూనుకుంటే భవిష్యత్తులో కార్మిక వర్గం తిరుగుబాటు మరో రూపంలో ఉంటుందని హెచ్చరించారు. అదే విధంగా ఈ సమ్మె సందర్భంగా ఆర్జీ3లో పూర్తిస్థాయిలో సమ్మె విజయవంతం చేసిన కార్మిక వర్గానికి మరో మారు ఐ ఎఫ్ టీ యు విప్లవ జేజేలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్. ఐ ఎఫ్ టి యు నాయకులు ఆర్ మోహన్, కే మోహన్, రవి, శ్రీనివాస్, సత్తయ్య, రాజశేఖర్, పి లక్ష్మి, ఈ లక్ష్మి ,భూలక్ష్మి, తారమ్మ, రాజమ్మ, కనకలక్ష్మి, రాధా, రజిత ,సావిత్రి ,అరుణ, భాగ్య, వసంత, తిరుమల, విజయలక్ష్మి ,పద్మ ,సర్వజన. తదితరులు పాల్గొన్నారు.